21న 'యోగా సంగమం'

రాయదుర్గం: మనూ యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ (డీపీఈ అండ్‌ఎస్) ఆధ్వర్యంలో 'యోగా సంగమం' పేరిట 11వ యోగా దినోత్సవాన్ని ఈనెల 21వ తేదీ నిర్వహించడం జరుగుతుందని డీపీఈ అండ్ ఎస్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఏ కలీముల్లా శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటలకు విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని ఇండోర్ స్టేడియలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. యోగా సంగమం కింద దేశవ్యాప్తంగా లక్ష ప్రదేశాలలో ఉదయం 6..30 నుంచి 7.45 గంటల వరకు ఆచరణాత్మక యోగా వ్యాయామాలు ఏకకాలంలో నిర్వహించబడతాయన్నారు.

విరాళం

చందానగర్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి బాలాజీ నిర్మాణ సంస్థ శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా రూ.50వేల విరాళంను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ విజయ్‌కుమార్, డైరెక్టర్ సంతోష్, మనోహర్‌గౌడ్, రెడ్డి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

మాదాపూర్: రక్తదానం ప్రాణదానంతో సమానమని మెరీడియన్ విద్యాసంస్థల సీఈఓ బుట్టా తేజస్వీ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని మెరీడియన్ పాఠశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. టీచర్లు, సిబ్బంది రక్తదానం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కరణం భవానీ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం అందుబాటులో లేక ఎంతోమంది చనిపోతున్నారని అలాంటి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పాఠశాలలో 80 మందికి పైగా రక్తదానం చేసినట్టు తెలిపారు.

సెల్లార్ తవ్వకం.. కూలిన రేకుల ఇళ్లు

నోటీసులు ఇచ్చిన జీహెచ్‌ఎంసీ



మసీద్‌బండలో కూలిన రేకుల గదులు

గచ్చిబౌలి: రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టకుండా సెల్లార్ తవ్వడంతోతమ రేకుల ఇళ్లు కూలిపోయాయని మసీద్‌బండకు చెందిన మేడ్చల్ శ్రీనివాస్ తెలిపారు. ఇక్కడ 13 కుటుంబాలు రేకు గదుల్లో అద్దెకు ఉంటున్నారన్నారు. పక్కనే బహుళ అంతస్తుల నిర్మాణం కోసం ఓ నిర్మాణ సంస్థ నాలుగేళ్లుగా పనులు చేస్తుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని చెప్పి చర్యలు తీసుకోలేదన్నారు. 12వ తేదీ రాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టి కుంగిపోవడంతో రేకుల గదులు కూలిపోయాయని అద్దెకు ఉన్నవారు బిక్కుబిక్కు మంటూ గడిపారన్నారు. విషయాన్ని శేరిలింగంపల్లి సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా నిర్మాణ సంస్థకు నోటీసులు జారీ చేశారని, గచ్చిబౌలి పీఎస్‌లోను ఫిర్యాదు చేశానని చెప్పారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిన తరువాతే మిగతా పనులు చేపట్టేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు.

ప్రజాప్రతినిధుల చొరవతోనే అభివృద్ధి

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు

రాయదుర్గం: పథకాల అమలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నప్పుడే అభివృద్ధి జరుగుతుందని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డా.రామేశ్వరరావు పేర్కొన్నారు. 'స్వచ్ఛభారత్'లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై కర్నాటక రాష్ట్రం బెళగావి జిల్లా రామ్‌దుర్గ్ టౌన్ మున్సిపల్ సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం గచ్చిబౌలిలోని 'ఎస్కీ'లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ప్రజలందరికీ అందేలాగా కృషి చేయాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అంటే ఘన వ్యర్థాల నిర్వహణ అని, జనాభా పెరుగుతున్నప్పుడు, పట్టణీకరణ పెరుగుతోందన్నారు. ఘన వ్యర్థాలను సేకరించడం, శుద్ధిచేయడం, పారవేయడం అనే ప్రక్రియను చేపట్టాల్సిన బాధ్యత కౌన్సిల్ సభ్యులపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఘన వ్యర్థాలను తగ్గించడం, తిరస్కరించడం, తిరిగి వాడే విధానం, తిరిగి ప్రయోజనం పొందడం, తదితరమైనవి అవలంబించాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ఎక్స్‌పర్ట్ ఎస్ఏ ఖాదర్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పాలసీ, ఆచరణపై వివరించగా.. జే ముత్తుకుమారస్వామి వివిధ సంఘ సభ్యుల ద్వారా గ్రౌండ్ లెవెల్ నుంచి స్వచ్ఛభారత్ మిషన్ ఆచరణ, నిర్వహణపై, శివసుబ్బారాయుడు కస్తూరి రియల్ టైమ్ మానిటరింగ్, ఆక్యురేట్ డేటా కలెక్షన్, స్ట్రీమ్‌లైన్ ఆపరేషన్స్‌ను వివరించారు. ఇదిలావుండగా శనివారం ఈ సభ్యులు సూర్యాపేట మున్సిపాలిటీని సందర్శిస్తారు. కార్యక్రమంలో ఎస్కీ పర్యావరణ విభాగం హెడ్ అనితా అగర్వాల్, ప్రోగ్రామ్ మేనేజర్ జి నాగ మల్లేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేస్తున్న చోటే కన్నం... ఇద్దరు అరెస్టు

మియాపూర్: పని చేస్తున్న చోట దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలిలా.. రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్‌లో పనిచేస్తూ వాహనాన్ని దొంగిలించిన వ్యక్తిని మియాపూర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. డిఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌లోని శ్రీవాణీనగర్‌లో నివాసముంటున్న నక్క కిషోర్ కుమార్(31) మియాపూర్ మదీనాగూడలోని హ్యాడ్-వే మోటార్ షోరూమ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 2వ తేదీ రాత్రి డ్యూటీకి వచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేసి షోరూమ్ సర్వీస్ సెంటర్‌లో ఉన్న నలుపు రంగు రాయల్ ఎన్- ఫీల్డ్ క్లాసిక్-350 మోటర్ సైకిల్‌ను దొంగిలించుకుని వెళ్లాడు. ఈ క్రమంలో షోరూమ్ మేనేజర్ కార్తీక్ ప్రసాద్ ఈ నెల 12వ తేదీన వాహనం దొంగతనానికి గురైందని గుర్తించి మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా కిషోర్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగిలించింది తానేనని అంగీకరించాడు. అతని నుండి వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మరో ఘటనలో..

నిర్మాణంలో ఉన్న భవనంలో ప్లంబింగ్ మెటీరియల్స్, ప్లాష్‌వాల్స్ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. డిఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ మదీనాగూడకు చెందిన సత్యరాజన్ ప్రధాన్ ప్లంబర్. మియాపూర్‌లోని ఓ నిర్మాణ సంస్థలో ప్లంబింగ్ వర్క్ చేస్తూ ప్లంబింగ్ మెటీరీయల్స్, ప్లాష్ వాల్స్ ఎత్తుకెళ్లి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. సంస్థ సైట్ ఇంచార్జీ అరవింద్ పరిశీలనలో సుమారు 90 ప్లాష్ వాల్స్ కనపడకపోవడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల11వ తేదీన ఫిర్యాదు చేశాడు. దీంతో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా ప్లంబింగ్ పనిచేస్తున్న సత్యరాజన్ ప్రధాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. సుమారు వీటి ఖరీదు రూ.3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. సత్యరాజన్‌ను అరెస్ట్ చేసి 50 ప్లాష్‌వాల్స్ ,సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

చందానగర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్‌చంద్రబోస్ నగర్ కాలనీలోని పోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గాంధీ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, బృందరావు, సత్యం, అక్కరావు, రాములు యాదవ్, నర్సింహ, వెంకటేష్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి



క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న కేటీఆర్

మాదాపూర్: మానసిక ఆరోగ్యానికి వన్‌స్టాప్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కెటీ రామారావు తెలిపారు. మాదాపూర్‌లో అమృత సంకల్ప్ క్లీనిక్‌ను శిశు వైద్యుడు సురేంద్ర, సీఈఓ శిరిషతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వైద్యుల సహకారంతో సాంత్వన పొందే అవకాశం కలుగుతుందన్నారు. షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ఒత్తిడి అని, తగ్గించుకునేందుకు ఇలాంటి క్లీనిక్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులు సీజ్

పటాన్‌చెరు: విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో పటాన్‌చెరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విజయరావు శుక్రవారం బీరంగూడ సమీపంలో స్కూలు బస్సుల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా రెండు బస్సులను సీజ్ చేయగా, మరో రెండింటికి జరిమాన విధించినట్లు తెలిపారు.

నివాళి

శేరిలింగంపల్లి: అహ్మదాబాద్ విమాన ప్రమాదం విషాదకరమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి శుక్రవారం నల్లగండ్లలో నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చందానగర్: మాతృశ్రీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

- మాధవనగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఓల్డ్ సొసైటీ ఆఫీస్, మాతృశ్రీనగర్ పార్కు ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.
- ఎస్‌బీఐ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు మాతృశ్రీనగర్ పార్కు, ఎస్‌బీఐ బ్యాంక్ ఏరియాలలో ..
- విశ్వంభర ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 నుంచి 3.30 గంటల వరకు విశ్వంభర ఎన్‌క్లేవ్, శిల్పా ఎవెన్యూ, శ్రీల పార్కు ప్రైడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను శనివారం నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకట్‌నారాయణరెడ్డి తెలిపారు

- 11 కేవీ ఎన్‌టీఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు గోపన్‌పల్లి తండా, గోపన్‌పల్లి, ఎన్‌టీఆర్ నగర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.
- 11 కేవీ సాయిరాం నగర్ కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.30 నుంచి 4 గంటల వరకు సాయిరాం నగర్ కాలనీ, డైమండ్ హైట్స్ కాలనీల్లో ..
- 11 కేవీ దూబే కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు దూబే కాలనీ పరిసర ప్రాంతాల్లో..
- 11 కేవీ జవహర్ నవోదయ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీ, జవహర్ నవోదయ పరిసర ప్రాంతాల్లో ..
- 11 కేవీ ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ ఏరియా, సాధన స్కూల్, నల్లగండ్ల హుడా కాలనీల్లో ..
- 11 కేవీ లేక్‌వ్యూ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 4.30 గంటల నుంచి 5 గంటల వరకు లేక్‌వ్యూ, నల్లగండ్ల ఏరియాల్లో ..
- 11 కేవీ బాపూనగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు బాపూనగర్, గోపీనగర్‌లలో..
- 11 కేవీ నల్లగండ్ల హుడాకాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

చందానగర్‌లో..

చందానగర్: హఫీజ్‌పేట్, పాపిరెడ్డికాలనీ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో

- ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 నుంచి 11.00 గంటల వరకు ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, బీహెచ్‌ఈఎల్ హెచ్ఐజీ, సప్తగిరి కాలనీ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.
- గణేష్ టెంపుల్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 నుంచి 11.00 గంటల వరకు గణేష్ టెంపుల్, మార్తాండనగర్ ప్రాంతాలలో..
- ప్రేమ్‌నగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రేమ్‌నగర్, న్యూ హఫీజ్‌పేట్, ప్రేమ్‌నగర్ బి బ్లాక్ ఏరియాలలో..
- మార్కెట్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు సీఎం తోట, శిల్పా గార్డెన్, వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రాంతాలలో

వేమనకాలనీ సెక్షన్ పరిధిలో..

వేమనకాలనీ, మదీనాగూడ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో..

- పీజేఆర్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో.. ఉ. 9.00 నుంచి మ.12.00 గంటల వరకు పీజేఆర్ రోడ్డు నెంబర్ 1,3,5,7,10,12, లగ్జరీ హైట్స్ అపార్ట్‌మెంట్స్ ఏరియాలలో ..
- కెపీఎస్‌ఆర్ ఫీడర్ పరిధిలో.. ఉ.9.00 నుంచి మ.12.00 గంటల వరకు కెపీఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్, పీజేఆర్ రోడ్డు నెంబర్ 2,4,6,8 ప్రాంతాలలో..
- భవానీపురం ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు అమీన్‌పూర్ రోడ్డు, రాజేందర్‌రెడ్డి నగర్, భవానీపురం ఏరియాలలో..
- శంకర్‌నగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9.00 నుంచి 9.30 గంటల వరకు గౌతమీనగర్, వార్డు కార్యాలయం, బజాజ్ ఎలక్ట్రానిక్స్, శిల్పా ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో..
- సీబీఆర్ ఎస్టేట్స్ ఫీడర్ పరిధిలో.. సాయంత్రం 4.00 గంటల నుంచి 4.30 గంటల వరకు సీబీఆర్ ఎస్టేట్స్, ఆంధ్రబ్యాంక్ దగ్గర, శ్రీ దుర్గా ఎస్టేట్స్, క్రోమా భవనం వెనకాల ఏరియాలలో..
- ఫ్రెండ్స్ కాలనీ ఫీడర్ పరిధిలో.. సా.4.00 నుంచి 4.30 గంటల వరకు ఫ్రెండ్స్ కాలనీ, అర్జున్ రెడ్డి కాలనీ, శిల్పా ఎన్‌క్లేవ్, వెస్ట్ మెట్రో అపార్ట్‌మెంట్స్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

మియాపూర్‌లో..

మియాపూర్: రాంనరేష్ నగర్, గోకరాజు రంగరాజు ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గోకరాజు రంగరాజు కాలనీ రోడ్డు, విజ్ఞాన్ కళాశాల, వెంకటరాయనగర్, సిరికమాన్, అదేవిధంగా మ..2 గంటల నుండి సా. 5 గంటల వరకు రాంనరేష్ నగర్, హైదర్‌నగర్ విలేజ్, వెరిటెక్స్ అపార్ట్‌మెంట్స్, శ్రీనివాస అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ రవిచంద్ర తెలిపారు.